This Question Paper contains 4 Printed Pages + 1 Map.

**1115** **21T (A)**

## SUMMATIVE ASSESSMENT – I (2018-19)

# SOCIAL STUDIES, Paper-I

*(Telugu Version)*

Parts A and B

Time : 2 Hours 45 Minutes] [Maximum Marks : 40

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో *(Part-A, B)* రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే *Part-A* తో పాటు *Part-B* పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము *(Part-A, B)* చదువుకోవడానికి 15 ని॥లు, జవాబులు రాయడానికి 2.30 గం. సమయం ఉంటుంది.
4. *Part-A,* లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. *Part-B* లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలోనే రాయాలి.
5. *Part-A* లో మూడు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయాలి.
7. సమాధానం స్పష్టంగా రాయాలి.
8. సెక్షన్ - III లో అంతర్గత ఎంపిక ఉంటుంది.

---

**PART – A**

Time : 2 Hours Maximum : 30 Marks

### SECTION-I

4×1=4

- అన్ని ప్రశ్నలకు జవాబులివ్వండి.
- ప్రతి ప్రశ్నకు ఒక మార్కు


1. భారతదేశపు ఉనికికి సంబంధించి 'ఇందిరా పాయింట్' కు గల ప్రత్యేకతను తెలపండి.
2. హిమాలయ నదులు మూడు ప్రధాన నదీ వ్యవస్థలకు చెందుతాయి. ఆ నదీ వ్యవస్థల పేర్లను తెలపండి.
3. ప్రస్తుతం భారతదేశంలో వచ్చిన్న నిరుద్యోగం ప్రధానంగా కనిపించే రంగమేది ? ఎందువలన ?
4. భూగర్భజలాలు పునరుద్ధరించడానికి చేపట్టదగిన రెండు కార్యకలాపాలను సూచించండి.

## SECTION-II


5×2=10

- అన్ని ప్రశ్నలకు జవాబులివ్వండి.
- ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

5. జనాభా పెరుగుదల గురించి ప్రజలు తరచుగా ఆందోళనతో మాట్లాడుతుంటారు. ఎందువలన ?
6. మీ ప్రాంతం నుండి ప్రజలు వలసలు పోవడానికి గల కారణాలను తెలపండి.
7. భూగోళం వేడెక్కడాన్ని తగ్గించేటందుకు కొన్ని చర్యలను సూచించండి.
8. క్రింద ఇవ్వబడిన గ్రాఫ్ నుండి భారతదేశంలో జనాభా పెరుగుదలకు సంబంధించిన మీ పరిశీలనలను తెలపండి.




9. క్రింది చిత్రాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబులివ్వండి.




పీడనము మరియు ఋతుపవనాలు

(1) వాతావరణ పీడనమునకు, పవనాలకు గల సంబంధమును తెలపండి.

(2) భారతదేశంలో అత్యధిక వర్షపాతమునకు కారణమయ్యే ఋతుపవనాలేవి ?

**SECTION-III** 4×4=16

- అన్ని ప్రశ్నలకు జవాబులివ్వండి.
- ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు.

10. (A) అవ్యవస్థీకృత రంగము వ్యవస్థీకృత రంగం కంటే ఏ విధంగా భిన్నమైనది ? వివరించండి.

లేదా

(B) వ్యవసాయవృద్ధి, పట్టణాల ఆవిర్భావం గురించి వివరించండి.


11. (A) "పట్టణీకరణ వలన పర్యావరణంపై ఒత్తిడి పెరుగుతుంది" – ఈ వ్యాఖ్యతో మీరు ఏకీభవిస్తారా ? మీ జవాబును సమర్థించుకోండి.

లేదా

(B) అభివృద్ధి చెందుతున్న దేశాలు వాతావరణంలోని హరిత గృహ వాయువులను పెంచే బొగ్గు వినియోగం వంటి కార్యకలాపాలను నియంత్రించుకోవాలని అభివృద్ధి చెందిన దేశాలు కోరుతున్నాయి. – ఇది న్యాయమేనా ? మీ అభిప్రాయాన్ని వివరించండి.

12. (A) క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబులివ్వండి.

రంగముల ప్రకారము ఉపాధి విభజన




(1) ఈ గ్రాఫ్ దేనిని గురించి వివరిస్తున్నది ?

(2) భారతదేశంలో అత్యధిక జనాభాకు ఉపాధి కల్పిస్తున్న రంగమేది ?

(3) ప్రస్తుతం ప్రజలలో అత్యధికులు ఏ రంగంలో ఉపాధిని కోరుకుంటున్నారు ?

(4) అతి తక్కువ ఉపాధిని అందిస్తున్న రంగ మేది ?

లేదా

(B) క్రింది పేరాగ్రాఫ్ చదివి, దిగువ ప్రశ్నలకు జవాబు లివ్వండి.

"భారతదేశంతో సహా అనేక దేశాలలో కొత్త రకపు నివాస ప్రాంతాలు ఏర్పడుతున్నాయి. ఈ నివాస ప్రాంతాలు పెద్దపెద్ద విమానాశ్రయాల చుట్టూ ఏర్పడుతున్నాయి. అందుకనే వీటిని విమానాశ్రయ నగరాలు అంటున్నారు".

(1) 'నివాస ప్రాంతం' అని దేనిని పిలుస్తారు ?

(2) విమానాశ్రయ నగర కేంద్రంగా ఏది ఉంటుంది ?

(3) విమానాశ్రయ నగరంలో ఉండే సౌకర్యాలను తెలపండి.

(4) భారతదేశంలో విమానాశ్రయ నగరాలకు రెండు ఉదాహరణలివ్వండి.

13. (A) క్రింది వానిని భారతదేశ అవుట్ లైన్ మ్యాప్‌లో గుర్తించండి.

(1) భారతదశంలో అత్యధిక జనాభా గల నగరము.

(2) అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రము.

(3) అతి పెద్ద ద్వీవ కల్ప నది.

(4) శ్రీలంకను భారతదేశం నుండి వేరు చేయు జల సంధి.

లేదా

(B) క్రింది వానిని భారతదేశ అవుట్ లైన్ మ్యాప్‌లో గుర్తించండి.

(1) అనైముడి శిఖరము

(2) నర్మదా నది

(3) హిమాచల్ ప్రదేశ్

(4) అమరావతి

This Question Paper contains 4 Printed Pages.

**1116** **21T (B)**

## SUMMATIVE ASSESSMENT-I (2018-19)

# SOCIAL STUDIES, Paper-I

*(Telugu Version)*

Parts A and B

Time : 2 hrs. 45 min] [Maximum Marks : 40

| విద్యా ప్రమాణం | AS-1 16M | | | | | AS-2 4M | AS-3 6M | | AS-4 4M | | | AS-5 6M | | AS-6 4M | | | మొత్తం 40M | గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్న సంఖ్య | 1 | 2 | 5 | 10 | 14-29 | 11 | 8 | 12 | 3 | 6 | 30-31 | 9 | 13 | 4 | 7 | 32-33 | | |
| పొందిన మార్కులు | | | | | | | | | | | | | | | | | | |
| మొత్తం | | | | | | | | | | | | | | | | | | |

విద్యార్థి పేరు :.............................................................. క్రమ సంఖ్య : ..............................

**PART – B**

Time : 30 Minutes Maximum : 10 Marks

విద్యార్థులకు సూచనలు :

(1) ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.

(2) (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

(3) ప్రతి ప్రశ్నకు ½ మార్కు, దిద్దబడిన, కొట్టివేసిన, తిరిగి రాసిన జవాబులకు మార్కులు ఇవ్వబడదు.

(4) అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

**SECTION – IV** $20 \times \frac{1}{2} = 10$

14. 2013 మానవాభివృద్ధి నివేదిక ప్రకారం భారత్ కంటే మెరుగైన ర్యాంకులో ఉన్న దేశం [ ]

(A) శ్రీలంక (B) పాకిస్తాన్ (C) మయన్మార్ (D) నేపాల్

15. తప్పుగా జతపరచబడిన దానిని గుర్తించండి. [ ]

(A) జమ్ము కొండలు – జమ్ము ప్రాంతం (B) మిష్మి కొండలు – అరుణాచల్ ప్రదేశ్

(C) పూర్వాంచల్ – మేఘాలయ (D) కచార్ – అస్సాం

16. ఎక్కువగా సహజ ప్రక్రియలను ఉపయోగించుకుని వస్తువుల ఉత్పత్తి జరిగే రంగం [ ]

(A) ప్రాథమిక రంగం (B) ద్వితీయ రంగం

(C) తృతీయ రంగం (D) సమాచార సాంకేతిక రంగం

17. క్రింది వాక్యాలలో సరికాని వానిని గుర్తించండి [ ]

(1) ఒకరికి అభివృద్ధి అయినది అందరికీ అభివృద్ధి అవుతుంది.

(2) పోలికకు సగటు ఉపయోగకరంగా ఉన్నా అది ప్రజల మధ్య అంతరాలను వెల్లడి చేయదు.

(A) (1) మాత్రమే (B) (2) మాత్రమే (C) (1) మరియు (2) (D) పైవేవీ కాదు

18. స్థూల దేశీయోత్పత్తి అనగా ఒక సంవత్సరంలో ఉత్పత్తిచేసిన మొత్తం : [ ]

(A) వస్తు సేవల విలువ (B) అంతిమ వస్తువులు, సేవల విలువ

(C) మాధ్యమిక వస్తువులు, సేవల విలువ (D) మాధ్యమిక మరియు అంతిమ వస్తువుల విలువ

19. క్రింది వ్యాఖ్యలను పరిగణించండి. [ ]

(1) థార్ ఎడారి ఆరావళి పర్వతాల వర్ష చ్ఛాయా ప్రాంతంలో నెలకొని ఉన్నది.

(2) థార్ ఎడారిలో ప్రవహించే ఏకైక నది 'లూనీ'

పై వ్యాఖ్యలలో సరియైనవి/సరియైనది :

(A) (1) మాత్రమే (B) (2) మాత్రమే (C) (1) మరియు (2) (D) రెంటిలో ఏదీ కాదు

20. అగ్ని పర్వత ప్రక్రియల వలన ఏర్పడిన నేలలు : [ ]

(A) ఎర్ర నేలలు (B) నల్ల రేగడి నేలలు (C) లాటరైట్ నేలలు (D) ఒండ్రు నేలలు

21. "టిబెట్ లో దానిని 'సాంగ్‌పో' అని పిలుస్తారు. అది మానస సరోవరం దగ్గర కైలాస పర్వతాల లోని చెమయుంగ్‌డంగ్ హిమానీ నదం నుండి పుడుతుంది." – ఇక్కడ ప్రస్తావించబడుతున్న నది ఏది ? [ ]

(A) సింధూ నది (B) గంగా నది (C) బ్రహ్మపుత్ర నది (D) సట్లెజ్ నది

22. క్రింది వానిని జతపరచండి. [ ]

(a) గోదావరి [ ] (i) త్రయంబక్

(b) కృష్ణా [ ] (ii) అమర్‌కంటక్

(c) తపతి [ ] (iii) మహాబలేశ్వర్

(iv) ముల్తాయ్

(A) (a) – (i), (b) – (iii), (c) – (iv) (B) (a) – (i), (b) – (ii), (c) – (iii)
(C) (a) – (i), (b) – (ii), (c) – (iv) (D) (a) – (ii), (b) – (i), (c) – (iii)

23. పశ్చిమ విక్షోభాలు ఈ సముద్రం నుండి వీస్తాయి. [ ]

(A) ఎర్ర సముద్రము (B) అరేబియా సముద్రము

(C) మధ్యధరా సముద్రము (D) బాల్టిక్ సముద్రము

24. ఉష్ణ ప్రాంతంలో ఋతుపవనాలు సాధారణంగా క్రింది అక్షాంశముల మధ్య ఏర్పడతాయి. [ ]

(A) 20° ఉత్తర - 20° దక్షిణ అక్షాంశాల మధ్య (B) 30° ఉత్తర - 30° దక్షిణ అక్షాంశాల మధ్య

(C) 40° ఉత్తర - 40° దక్షిణ అక్షాంశాల మధ్య (D) 50° ఉత్తర - 50° దక్షిణ అక్షాంశాల మధ్య

25. క్రింది నగరాలలో ఏది వేసవిలో కన్న శీతాకాలంలో ఎక్కువ వర్షాన్ని పొందుతుంది ? [ ]

(A) కలకత్తా (B) త్రివేండ్రం (C) చెన్నై (D) బెంగళూరు

26. జనాభా (Population size) నందు మార్పునకు కారణమయ్యే అంశము/అంశములు : [ ]

(A) జననాలు (B) మరణాలు (C) వలసలు (D) పైవన్నీ

27. క్రింది వానిలో మహానగరము (Mega City) కానిది : [ ]

(A) ముంబయి (B) చెన్నై (C) ఢిల్లీ (D) కలకత్తా

28. హీత్రూ విమానాశ్రయం ఎక్కడ నెలకొని ఉన్నది ? [ ]

(A) యు.కె. (B) యు.ఏ.ఈ. (C) యు.ఎస్.ఏ (D) ఈజిప్ట్

29. భారతదేశ జన గణన ప్రకారము "ఇంతకు ముందు నివాసం ఉన్న స్థలము" అనగా ఒక వ్యక్తి : [ ]

(A) 2 నెలలు లేదా అంతకుమించి నివాసం ఉన్న ప్రాంతము.

(B) 4 నెలలు లేదా అంతకుమించి నివాసం ఉన్న ప్రాంతము.

(C) 6 నెలలు లేదా అంతకుమించి నివాసం ఉన్న ప్రాంతము.

(D) 8 నెలలు లేదా అంతకుమించి నివాసం ఉన్న ప్రాంతము.

30. గత కొద్ది దశాబ్దాలుగా గృహ అవసరాలకు ముఖ్యమైన నీటి వనరుగా మారినది : [ ]

(A) వర్షపు జలము (B) భూగర్భ జలము

(C) నదీ జలము (D) శుద్ధ జలము

31. గత 5 దశాబ్దాలుగా భారతదేశంలో పట్టణ జనాభా పెరుగుదలకు ప్రధాన కారణంగా ఉన్నది : [ ]

(A) సహజ పెరుగుదల

(B) గ్రామీణ ప్రాంతాలకు పట్టణ ప్రాంతాలుగా ప్రకటించడం

(C) ప్రజల వలసలు

(D) పట్టణప్రాంతాల విస్తరణ

32. తక్కువ లింగ నిష్పత్తి దీనిని సూచిస్తుంది : [ ]

(A) జనాభా పెరుగుదల రేటు యొక్క పెరుగుదలను

(B) జనాభా పెరుగుదల రేటు యొక్క తగ్గుదలను

(C) మహిళల పట్ల కనబడని వివక్షను

(D) ఫెర్టిలిటీ రేటు పెరుగుదలను

33. ఉత్తర భారతదేశంలో రబీకాలంలో సాగుచేసే గోధుమపంటకు వరంగా ఉపయోగపడే వర్షాలు ఈ క్రింది వాని వల్ల కురుస్తాయి : [ ]

(A) వ్యాపార పవనాల వల్ల (B) 'లూ' వల్ల

(C) పశ్చిమ విక్షోభాల వల్ల (D) జెట్ స్ట్రీమ్స్ వల్ల


INDIA